# కూరగాయల రైతుల కోసమే రైతుబజార్

## మంత్రి తుమ్మల నాగేశ్వరరావు


షెడ్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రి

ఖమ్మం, డిసెంబర్ 3 : కూరగాయలు పండించే రైతుల కోసమే రైతుబజార్ నిర్మిస్తున్నామని, రైతులే నేరుగా ఇక్కడ వ్యాపారం చేసుకునేలా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం ఖమ్మం 44వ డివిజన్‌లోని భక్త రామదాసు కళాక్షేత్రం పక్కన ఉన్న పాత అగ్రికల్చర్ మార్కెట్ స్థలంలో మున్సిపల్ సాధారణ నిధులు రూ.41 లక్షల 50వేల అంచనా వ్యయంతో చేపట్టిన షెడ్లు, ప్లాట్ ఫామ్‌ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఖమ్మం పట్టణానికి చుట్టుపక్కల ఉన్న గ్రామాల్లో కూరగాయలు పండించే రైతులు నేరుగా మార్కెట్‌కు వచ్చి అమ్ముకోవడం వల్ల వినియోగదారులు, రైతులకు లాభం చేకూరుతుందన్నారు. నగర ప్రజలకు నాణ్యమైన కూరగాయలు అందుతాయని, ఎక్కడా దళారులు రావడానికి వీలులేకుండా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. మేయర్ నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, ఆర్డీవో నరసింహారావు, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి అలీమ్ పాల్గొన్నారు.

# రేపు ఇందిరమ్మ ఇండ్లకు శ్రీకారం

## మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి


ధాన్యం కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మంత్రి పొంగులేటి

కూసుమంచి, డిసెంబర్ 3: ఈ నెల 5న సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఇందిరమ్మ ఇండ్ల యాప్‌ను ప్రారంభించి పథకానికి శ్రీకారం చుడుతున్నామని రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. కూసుమంచి మండలం జీళ్లచెరువులో జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ.. ఎంత ఇబ్బంది ఉన్నా ప్రతి మాటను ప్రభుత్వం నిలబెట్టుకుంటుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 8 వేల ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని చెప్పారు. అనంతరం జీళ్లచెరువులో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. డీసీవో గంటా శ్రీలత, ఏసీపీ తిరుపతి రెడ్డి, డీఎల్‌పీవో రాంబాబు, ఏడీఏ సరిత, ఎంఆర్ఓ కరుణ శ్రీ, ఎంపీడీవో వేణుగోపాల్‌రెడ్డి, ఏవో వాణి, హెచ్‌వో అపర్ణ, ఏపీఎం సత్యవర్ధన్ రాజు, నాయకులు మట్టె గురవయ్య, నరేశ్‌రెడ్డి రవికుమార్, బాలకృష్ణా రెడ్డి, వెంకటరెడ్డి, మల్లారెడ్డి, సుధాకర్‌రెడ్డి, రాంరెడ్డి, హఫీజుద్దీన్, పుల్లయ్య పాల్గొన్నారు.

### ప్రభుత్వసేవలను వినియోగించుకోవాలి

పెనుబల్లి, డిసెంబర్ 3: పెనుబల్లి ఎంపీపీఎస్‌లో ప్రపంచ దివ్యాంగ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఎంఈవో ఎస్.సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా అధికారి సీఎంవో రాజశేఖర్ మాట్లాడుతూ.. దివ్యాంగుల తల్లిదండ్రులు ప్రభుత్వం అందిస్తున్న వివిధ రకాల కార్యక్రమాలను వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం పిల్లలకు బహుమతులు అందజేశారు.

### తాళ్ల పెంటలో అఖండ దీపారాధన

పెనుబల్లి, డిసెంబర్ 3: మండల పరిధిలోని తాళ్లపెంటలో వీరరాఘవులస్వామి ఆలయంలో సోమవారం రాత్రి అఖండ దీపారాధన నిర్వహించారు. బీఆర్ఎస్ నాయకులు, మాజీ సర్పంచ్ కాకా సీతారాములు దంపతులు అఖండ దీపారాధన వెలిగించగా అర్చకులు పూజలు నిర్వహించారు. కృష్ణ, నాగరాజు, అప్పారావు, నరసింహా, నాగభూషణం, రామారావు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్ విద్యార్థి విభాగం నాయకుడికి పరామర్శ

పెనుబల్లి, డిసెంబర్ 3: మండల పరిధిలోని లింగగూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ విద్యార్థి నాయకుడు మనోజ్ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. అతనిని మంగళవారం బీఆర్ఎస్ విద్యార్థి విభాగం నాయకులు పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పరామర్శించిన వారిలో విద్యార్థి విభాగం ఖమ్మం జిల్లా ఇన్‌చార్జి డాక్టర్ కందుల మధు, కోఆర్డినేటర్లు కొరిపల్లి మహర్షి, గడ్డం ఉదయ్‌కిరణ్, మేడి పవన్‌దేవాన్ష్, మేడి అనిల్ తదితరులు ఉన్నారు.

# దివ్యాంగులు అన్నిరంగాల్లో రాణించాలి

## కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్


దివ్యాంగులతో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఖమ్మం వ్యవసాయం, డిసెంబర్ 3: దివ్యాంగులు పట్టుదలతో అన్నిరంగాల్లో రాణించాలని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం నగరంలోని టీఎన్‌జీవోస్ ఫంక్షన్‌హాల్‌లో జిల్లా మహిళా, శిశు సంక్షేమ, దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్‌జెండర్ల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగుల్లో ఆత్మస్థైర్యం నింపడానికి క్రీడాపోటీలు దోహదపడుతాయని తెలిపారు. సర్దార్ పటేల్ స్టేడియంలో ఇటీవల నిర్వహించిన క్రీడా పోటీల్లో గెలుపొందిన దివ్యాంగులకు బహుమతులు, ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. జిల్లా సంక్షేమ అధికారి రాంగోపాల్‌రెడ్డి, దివ్యాంగులు, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

**దివ్యాంగులకు ఆటల పోటీలు**

బోనకల్లు, డిసెంబర్ 3: ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రంలోని విద్యావనరుల కేంద్రంలో మంగళవారం ఆటల పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి తహసీల్దార్ అనిశెట్టి పున్నం చందర్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో రురావత్ రమాదేవి, ఎంఈవో దామాల పుల్లయ్య, ఐఈడీ టీచర్ రేగళ్ల రాణి, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎర్రుపాలెం, డిసెంబర్ 3: మండల పరిధిలోని బనిగండ్లపాడు ఎస్ఆర్ఆర్ఎం జీహెచ్ఎస్ నందు ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు డ్రాయింట్, పెయింటింగ్ వంటి ఆటల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను ఎంఈవో మురళీ మోహన్ జెండా ఊపి ప్రారంభించారు.

వైరాటౌన్, డిసెంబర్ 3: స్థానిక ప్రాథమిక పాఠశాల ఆవరణలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. దివ్యాంగ బాలబాలికల తల్లిదండ్రులకు అవగాహన సదస్సు నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్ మాట్లాడుతూ.. ప్రభుత్వం సమగ్ర శిక్ష ద్వారా దివ్యాంగులకు అందిస్తున్న సహాయ సహకారాలను వివరించారు. అనంతరం దివ్యాంగ బాలబాలికలకు ఉపకరణాలు పంపిణీ చేశారు. జి.మాధవరావు, మల్లీశ్వరి, స్వప్న, సైదులు, వాసు, లక్ష్మి, తాళ్లూరి రవికుమార్, శ్రావణి, వల్లంకొండ అజిత, జి.వసంత, పద్మావతి, సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

### ఎస్ఎస్ఏ ఉద్యోగుల దీక్షకు మద్దతు

ఖమ్మం ఎడ్యుకేషన్, డిసెంబర్ 3 : తమను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ సమగ్ర శిక్షణ ఉద్యోగులు చేస్తున్న నిరసన దీక్ష మంగళవారం రెండో రోజుకు చేరింది. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈ నెల 2, 3 తేదీలలో భాగంగా అర్బన్ ఎంఈవో కార్యాలయం వద్ద నిరసన దీక్ష నిర్వహించారు. దీనికి పలువురు ప్రధానోపాధ్యాయులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ఉద్యోగులు మాట్లాడుతూ ఎస్ఎస్ఏ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తామని చెప్పి కాంగ్రెస్ మోసం చేసిందన్నారు. జిల్లాలోని ఎస్ఎస్ఏ ఉద్యోగులందరం కలిసి కలెక్టరేట్ వద్ద నిరవధిక నిరసన దీక్ష చేస్తామని హెచ్చరించారు. మద్దతు తెలిపిన వారిలో అర్బన్ ఎంఈవో శైలజాలక్ష్మి, రిక్కాబజార్ హెచ్ఎం శాంత ఉన్నారు.

### కొమ్మన అరుణకు పరామర్శ

వైరాటౌన్, డిసెంబర్ 3: ఐద్వా సీనియర్ నాయకురాలు కొమ్మన అరుణను సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పరామర్శించారు. మంగళవారం వైరాలోని వారి ఇంటికి వచ్చిన నున్నా నాగేశ్వరరావు ముందుగా ఇటీవల మరణించిన కొమ్మన చిన్నబాబు చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. భార్య కొమ్మన అరుణ, కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. భూక్యా వీరభద్రం, తాళ్ళపల్లి కృష్ణ, సుంకర సుధాకర్, మెరుగు సత్యనారాయణ, కుటుంబరావు, మణి, సాంబశివరావు, సుధాకర్, నర్సింహారావు, కృష్ణారావు, సుధాకర్, కృష్ణ, లక్ష్మీతులసి పాల్గొన్నారు.

# సత్తుపల్లిలో 2కే రన్

సత్తుపల్లి, డిసెంబర్ 3: ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం పట్టణంలో 2కే రన్ నిర్వహించారు. ఎన్టీఆర్ నగర్ నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు మున్సిపల్‌శాఖ అధికారులు, కళాశాలలు, పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. మున్సిపల్ కమిషనర్ రవిబాబు, మేనేజర్ శ్రీనివాస్, ఏఈ సురేష్, వార్డు ఆఫీసర్లు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

సత్తుపల్లి, డిసెంబర్ 3: జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ సంస్కృతి సారథి చాపలమడుగు కోటేశ్వరరావు బృందం మండల పరిధిలోని కాకర్లపల్లిలో కళాజాత నిర్వహించి ప్రజలకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. మునగాల వెంకటరత్నం, బీరెల్లి రమణ, మేడా ముత్తయ్య ఉన్నారు.

మధిర, డిసెంబర్ 3: మున్సిపాలిటీ పరిధిలో అర్బన్‌డే సందర్భంగా ర్యాలీని మున్సిపల్ చైర్‌పర్సన్ మొండితోక లత జెండా ఊపి ప్రారంభించారు. మున్సిపల్ కమిషనర్ ఎ.సంపత్‌కుమార్, వైస్‌చైర్మన్ యరమల విద్యాలత, నాయకులు యర్రగుంట లక్ష్మీ, సూరంశెట్టి కిశోర్, శీలం వెంకటరెడ్డి, షేక్ జహంగీర్, బిట్ర ఉద్దండు పాల్గొన్నారు.

### మున్సిపల్ చైర్మన్, కమిషనర్లకు సన్మానం

వైరాటౌన్, డిసెంబర్ 3: వైరా మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ జైపాల్, కమిషనర్ వేణును కార్మికులు, సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కార్యాలయం వద్ద ఉచిత ఆరోగ్య శిబిరాన్ని ప్రారంభించి కార్మికులు, సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ముళ్ళపాటి సీతారాములు, వేణు, మాదినేని సునీత, శీలం వెంకటనర్సిరెడ్డి, పమ్మి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

### మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి


మాట్లాడుతున్న సీఐ బీ రాము

ముదిగొండ, డిసెంబర్ 3: విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండలని జిల్లా యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఖమ్మం సీఐ బి రాము అన్నారు. మండల కేంద్రంలోని జూనియర్ కాలేజీలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం మత్తు పదార్థాల నియంత్రణపై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులు మత్తుపదార్థాల జోలికి వెళ్లకూడదని అన్నారు. ఎస్ఐ నరేష్, ప్రిన్సిపాల్ వాసిరెడ్డి శ్రీనివాస్, అధ్యాపకులు పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds
WANTED
★ప్రముఖ ప్రసిద్ధిగాంచి కంపెనీలో Team Leaders గా కొత్తగూడెం పరిసర ప్రాంతాలలో పనిచేయుటకు M/F కావలెను., Qly. 10th, ఆపైన, Age : 25సం।।పైన, సంప్ర ।। 9393055164
KMM
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

### పెండింగ్ పెన్షన్లు వెంటనే ఇవ్వాలి

వైరాటౌన్, డిసెంబర్ 3: పెండింగ్‌లో ఉన్న వితంతు పెన్షన్లు వెంటనే ఇవ్వాలని కోరుతూ మహిళా సంఘం వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వైరా మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట మంగళవారం ధర్నా నిర్వహించారు. మాజీ ఎంపీపీ బొంతు సమత మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానం ప్రకారం వెంటనే వితంతు పెన్షన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మచ్చా మణెమ్మ, తోట క్రిష్ణవేణి, కాంసాని మల్లికాంబ, బత్తుల ప్రమీల, భూక్యా విజయ, చింతనిప్పు సులోచన, తాటి కృష్ణకుమారి, సేవా కళావతి, ప్రియాంక, మాడపాటి సుజాత, సుభద్ర, బిబి.వెంకటరమణ, ప్రసన్న, లక్ష్మీతులసి, అమీరున్నిసా పాల్గొన్నారు.

### పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్ దాడులు

కొణిజర్ల, డిసెంబర్ 3: మండల పరిధిలోని బొట్లకుంట గ్రామ సమీపంలో పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు మంగళవారం దాడులు జరిపారు. ఈ దాడుల్లో పేకాటరాయుళ్ల నుంచి రూ.16,700 నగదు, పేకలను స్వాధీనం చేసుకొని కొణిజర్ల పోలీసులకు అప్పగించారు. ఎస్సై సూరజ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

పెనుబల్లి, డిసెంబర్ 3: రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతిచెందిన ఘటన కల్లూరు మండలం కొర్లగూడెం క్రాస్‌రోడ్డు సమీపంలో జాతీయ రహదారిపై మంగళవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పెనుబల్లి మండలం టేకులపల్లి గ్రామానికి చెందిన జోనబోయిన నాగముత్యం(46) టీవీఎస్ మోపెడ్‌పై కూరగాయలు అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్నాడు. మంగళవారం కూరగాయలు అమ్ముకొని తిరిగి ఇంటికి వస్తున్న క్రమంలో కల్లూరు మండలం కొర్లగూడెం వద్ద టాటాఎస్ వాహనం ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో నాగముత్యం అక్కడికక్కడే మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

### ఆళ్లపాడు చెరువు అభివృద్ధి కోసం వినతి

బోనకల్లు, డిసెంబర్ 3: మండల పరిధిలోని ఆళ్లపాడు సమీపంలో ఉన్న ఊరచెరువు అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని నాయకులు మంగళవారం కలెక్టర్ ముజమ్మిల్లాఖాన్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించి ట్యాంక్‌బండ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో బీసీ సెల్ మండల అధ్యక్షుడు కందుల పాపారావు, నర్సింగుల సతీష్, బుంగ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

### క్రీడాకారుల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

ఖమ్మం రూరల్, డిసెంబర్ 3: సీఎం కప్ క్రీడలకు సంబంధించి మండలంలోని క్రీడాకారుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంపీడీవో ఎస్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల7వ తేదీ నుంచి గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనదలచినవారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. 36 రకాల క్రీడలకు సంబంధించి సీనియర్, జూనియర్, సబ్ జూనియర్ విభాగాల వారీగా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. పూర్తి వివరాలకు వెబ్ సైట్ http://cmcup2024.telangana.gov. in సంప్రదించవచ్చని ఎంపీడీవో తెలిపారు.

### వ్యాసరచనలో ఎంజేపీ విద్యార్థికి ప్రథమం

బోనకల్లు, డిసెంబర్ 3: మహాత్మా జ్యోతిబాపూలే బోనకల్లు గురుకుల పాఠశాల పదో తరగతి విద్యార్థి వీ.ఈశ్వర్ మండల స్థాయిలో జరిగిన వ్యాసరచన పోటీల్లో ప్రథమస్థానం సాధించారు. విద్యార్థిని మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య, తహసీల్దార్ పూర్ణచందర్ అభినందించి బహుమతి అందజేశారు. బోనకల్లు గురుకుల ప్రిన్సిపాల్ జ్యోతిర్మయి, పాఠశాల సిబ్బంది అభినందించారు.

### జేఎన్‌టీయూకు రూ.108 కోట్లు విడుదల

ఖమ్మం రూరల్, డిసెంబర్ 3: పాలేరు నియోజకవర్గం పరిధిలోని మద్దులపల్లి గ్రామంలో నిర్మాణం కాబోతున్న జేఎన్‌టీయూ భవన నిర్మాణ పనులకు రూ.108.60 కోట్ల నిధులు విడుదలయ్యాయి. మంగళవారం రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ బీ వెంకటేశం ఉత్తర్వులు జారీ చేశారు. పాలేరు నియోజకవర్గంలో మరో ఉన్నత విద్యా కేంద్రం అందుబాటులోకి రానున్నది.

### సీఎం కప్ సన్నాహక సమావేశం

ఎర్రుపాలెం, డిసెంబర్ 3: ఎర్రుపాలెం తహసీల్దార్ కార్యాలయంలో సీఎం కప్ సన్నాహక సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విధివిధానాలపై అవగాహన కల్పించారు. ఎంపీడీవో సురేందర్, ఎంపీవో శ్రీలక్ష్మి, వ్యాయామ ఉపాధ్యాయులు పంచాయతీ సెక్రటరీలు పాల్గొన్నారు.

### ఇసుక తోలుకునేందుకు అనుమతి ఇవ్వాలి

ఎర్రుపాలెం, డిసెంబర్ 3: మండలంలో ఉన్న ఇసుక రీచ్‌ల నుంచి ఇసుక తోలుకునేందుకు అధికారులు అనుమతి ఇవ్వాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పంబి సాంబశివరావు మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. అధికారులు ఇసుక తోలకాలపై అనుమతులు నిలిపివేసి నిషేధం విధించడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మధిరలో అనుమతులు ఇచ్చిన విధంగా జాప్యం చేయకుండా వెంటనే ఇసుక తోలుకునేందుకు అనుమతులు ఇవ్వాలన్నారు. లేనిపక్షంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రజలతో కలిసి ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

### నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఖమ్మం రూరల్, డిసెంబర్ 3: మండల కేంద్రం పెద్దతండా పంచాయతీలో బుధవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని ఏదులాపురం విద్యుత్‌శాఖ ఏఈ ప్రభాకర్‌రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సాయి ప్రభాత్‌నగర్, టీచర్స్ కాలనీ, బీబీఎం స్కూల్ ఏరియా, ఎస్ఆర్‌నగర్ కాలనీలకు ఉదయం 9నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు అంతరాయం కలుగుతుందని, వినియోగదారులు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

వేంసూరు, డిసెంబర్ 3: మండల పరిధిలోని బీరాపల్లి సబ్‌స్టేషన్ పరిధిలోని బీరాపల్లి, మొద్దులగూడెం, జయలక్ష్మీపురం, చిన్నమల్లెల, కొండగట్ల, శంభునిగూడెం, గొల్లగూడెం, గూడూరు గ్రామాల్లో బుధవారం ఉదయం 9 నుంచి 11 గంటల వరకు 33 కే.వీ. విద్యుత్‌లైన్ల మరమ్మతుల నిమిత్తం సరఫరా నిలిపివేస్తున్నామని అధికారులు మంగళవారం తెలిపారు.

### 'తప్పుడు పత్రాలతో ఉద్యోగం పొందాడు'

ఖమ్మం సిటీ, డిసెంబర్ 3 : ఖమ్మం జిల్లా వైద్యారోగ్యశాఖలో కారుణ్య నియామకంలో తప్పుడు సర్టిఫికెట్లు సమర్పించి మచ్చ శ్రీకాంత్ అనే వ్యక్తి ప్రభుత్వ ఉద్యోగం పొందాడని 104 డ్రైవర్స్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేశగాని శంకర్ ఆరోపించారు. మంగళవారం ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. శ్రీకాంత్‌కు చెందిన స్టడీ, ఫ్యామిలీ నెంబర్, నో ప్రాపర్టీ, నో ఎర్నింగ్, తల్లి డెత్ వంటి సర్టిఫికెట్స్ అన్నీ నకిలీవని తెలిపారు. వీటితోపాటు పదో తరగతి, ఇంటర్మీడియట్ సర్టిఫికెట్స్‌లోనూ పుట్టిన తేదీలు వేర్వేరుగా ఉన్నాయన్నారు. జిల్లా ఉన్నతాధికారులు విచారణ జరిపి మోసపూరితంగా ప్రభుత్వ ఉద్యోగం పొందిన శ్రీకాంత్‌పై చర్యలు తీసుకోవాలని కోరారు.

### డీసెట్ ధ్రువపత్రాల పరిశీలనకు మరో అవకాశం

ఖమ్మం ఎడ్యుకేషన్, డిసెంబర్ 3 : డీసెట్-2024 పరీక్షలో అర్హత సాధించినప్పటికీ ధ్రువపత్రాల పరిశీలనకు వివిధ కారణాల వలన హాజరుకాని అభ్యర్థులకు ఈ నెల 5వ తేదీన మరో అవకాశం కల్పిస్తున్నట్లు డైట్ ప్రిన్సిపాల్ సామినేని సత్యనారాయణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

### డిగ్రీలో ఆరుగురు డిబార్

ఖమ్మం ఎడ్యుకేషన్, డిసెంబర్ 3 : కాకతీయ యూనివర్సిటీ పరిధిలోని డిగ్రీ పరీక్షల్లో భాగంగా మంగళవారం జరిగిన పరీక్షల్లో ఆరుగురు విద్యార్థులు డిబార్ అయ్యారు. ఉదయం సెషన్‌లో 5వ సెమిస్టర్ విద్యార్థులకు, మధ్యాహ్నం సెషన్‌లో 1వ సెమిస్టర్ విద్యార్థులకు పరీక్షలు నిర్వహించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలోని ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలో 27 కేంద్రాలుగా పరీక్షలు జరుగుతున్నాయి.

sf | సుందరం హోమ్
సుందరం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్
నమోదిత కార్యాలయం: నం. 21, పట్టుల్లోస్ రోడ్, చెన్నై - 600002. ఫోన్: 044-2852 1181.
కార్పొరేట్ కార్యాలయం: "సుందరం టవర్స్", 46, వైట్స్ రోడ్, చెన్నై - 600014.
ఫోన్: 044-2851 5267. ఈ -మెయిల్: corporateaffairs@sundaramhome.in
వెబ్ సైట్: www.sundaramhome.in, CIN: U65922TN1999PLC042759
సుందరం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ ఇంటి నం. 15-9-533, మొదటి అంతస్తు, తిరుమల కాంప్లెక్స్, వైరా రోడ్, ఖమ్మం - 507002 వద్ద గల తెలంగాణ రాష్ట్రంలోని దాని ప్రస్తుతం ఉన్నట్టి ఖమ్మం శాఖ వద్ద తన నిర్వహణలను 10-03-2025న మూసివేయాలని సుందరం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు నిర్ణయించారు. 11-03-2025 నుండి వర్తింపుతో సుందరం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, డోర్ నం. 15-9-543, సాయి ప్రశాంతి కాంప్లెక్స్, రెండవ అంతస్తు, కవిరాజ్ నగర్, వైరా రోడ్, ఖమ్మం - 507002 (లాండ్ మార్క్ హెూండా షోరూమ్ పైన) వద్ద మా నూతన కార్యాలయం ద్వారా సేవలందించబడతాయని ఖాతాదారులకు/డిపాజిటర్లకు తెలియజేయడమైనది.
సుందరం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరపున
ఆర్. వెంకటసుబ్రమణియన్,
చీఫ్ కాంప్లియెన్స్ ఆఫీసర్ & కంపెనీ సెక్రటరీ
ప్రదేశం: చెన్నై
తేది: 04-12-2024

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైనా సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

### నేడు ఈఎస్ఐ ఆఫీస్ ప్రారంభం

ఖమ్మం, డిసెంబర్ 3: ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో గల ఈఎస్ఐ చందాదారుల సౌకర్యార్థం ఖమ్మం నగరంలోని రాపర్తినగర్, వెజిటబుల్ మార్కెట్‌రోడ్‌లో గల బీఎస్ఎన్ఎల్ భవన ప్రాంగణంలో బుధవారం ఈఎస్ఐ డిస్పెన్సరీ కమ్ బ్రాంచ్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్నట్లు బ్రాంచ్ మేనేజర్ జి. సాయికుమార్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ఈఎస్ఐ ఇన్‌చార్జి ప్రాంతీయ డైరెక్టర్ గౌమింతంగ్ గాంగ్టే మధ్యాహ్నం 3గంటలకు ప్రారంభిస్తారని మేనేజర్ తెలిపారు. ఈ కేంద్రం ద్వారా కార్మికులు వైద్య, అనారోగ్య, ప్రసూతి, శాశ్వత వైకల్యం, డిపెండెంట్ ప్రయోజనాలు పొందవచ్చని పేర్కొన్నారు.

### ఒలింపియడ్‌లో సర్వజ్ఞ విద్యార్థుల ప్రతిభ


విద్యార్థులను అభినందిస్తున్న డైరెక్టర్ నాగేంద్రకుమార్

ఖమ్మం ఎడ్యుకేషన్, డిసెంబర్ 3 : నగరంలోని సర్వజ్ఞ పాఠశాలకు చెందిన విద్యార్థులు ఇండియన్ టాలెంట్ ఒలంపియాడ్ రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ కనబర్చారని డైరెక్టర్ రాజా వాసిరెడ్డి నాగేంద్రకుమార్ మంగళవారం తెలిపారు. సుహానా ఆరోషి, అక్షితరెడ్డి టాపర్‌గా నిలిచారన్నారు. ప్రతిభ కనబర్చిన 80మంది విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో డైరెక్టర్ నీలిమ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### హోంగార్డులకు ఆటల పోటీలు

మామిళ్లగూడెం, డిసెంబర్ 3: హోంగార్డ్స్ రైసింగ్ డేను పురస్కరించుకుని మంగళవారం పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో వారికి ఆటల పోటీలు నిర్వహించారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు ఏఆర్ అడిషనల్ డీసీపీ కుమారస్వామి, ఏసీపీ సుశీల్‌సింగ్ ఆధ్వర్యంలో పోటీలు జరిగాయి. డిసెంబర్ 6వ తేదీన హోంగార్డ్స్ రైసింగ్ డే సందర్భంగా వారిలో ఉత్సాహన్ని నింపేందుకు ఈ ఆటల పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో హోంగార్డు ఆర్ఐ సురేష్, ఆర్ఎస్ఐ లక్ష్మణరావు పాల్గొన్నారు.

### బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

కొణిజర్ల, డిసెంబర్ 3: మండల పరిధిలోని సింగరాయపాలెం గ్రామానికి చెందిన కొమ్ము లత కొంతకాలంగా క్యాన్సర్‌తో బాధపడుతూ ఇటీవల హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ మృతిచెందింది. ఆమె ఇద్దరు కుమార్తెలు స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి, 6వ తరగతి చదువుతున్నారు. ఆమె కూలీ పనులు చేస్తూ పిల్లలను చదివిస్తుంది. ఆమె మృతి చెందడంతో స్పందించిన పాఠశాల 9వ తరగతి విద్యార్థులు, ఉపాధ్యాయులు మంగళవారం వారి కుటుంబానికి సరుకులతో పాటు, కొంత నగదు అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం కనకపుడి లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు మాధవి, నాగమణి, పద్మ, సీ.హెచ్.వసంత, భాస్కరావు, దశరథ, కే.వెంకట్రావు, శ్రీనివాసరెడ్డి, ఎం.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

### సీసీరోడ్లకు శంకుస్థాపన

వేంసూరు, డిసెంబర్ 3: మండల పరిధిలోని కుంచపర్తి, నాయకులగూడెం, బీరాపల్లి, అడస్లపాడు గ్రామాల్లో ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైన సీసీరోడ్లకు మంగళవారం సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయిదాయనంద్ శంకుస్థాపన చేశారు. అడసర్లపాడు గ్రామంలో పీహెచ్‌సీ సబ్‌సెంటర్‌ను, 108 వాహనాన్ని ప్రారంభించారు.

### నూతన ఉపాధ్యాయులకు సర్టిఫికెట్ ఫైల్స్ అందజేత

ఎర్రుపాలెం, డిసెంబర్ 3: 2024 డీఎస్సీ ద్వారా ఎంపికైన నూతన ఉపాధ్యాయులకు టీఎస్ యూటీఎఫ్ సీనియర్ నాయకులు, నారాయణపురం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై.సత్యనారాయణ బహుకరించిన సర్టిఫికెట్ ఫైల్స్‌ను మండల నాయకులు బుధవారం అందజేశారు. అనుమోలు కోటేశ్వరరావు, కంచర్ల శ్రీనివాసరావు, టీ.రత్తమ్మ, నంద్రు వెంకటేశ్వరరావు, రమేష్, జీ.శ్రీనివాస్, పుల్లాచారి, పద్మ పాల్గొన్నారు.

### దివ్యాంగులకు బస్‌పాస్‌లు పంపిణీ

సత్తుపల్లి, డిసెంబర్ 3: అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా మండలంలోని స్వర్ణిక దివ్యాంగుల చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మంగళవారం మానవహక్కుల సంఘం రాష్ట్ర కార్యదర్శి కిన్నెర వెంకటేశ్వరరావు ఆర్థిక సహకారంతో దివ్యాంగులకు ఆర్టీసీ డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి బస్‌పాస్‌లను సత్తుపల్లిలో పంపిణీ చేశారు. విలేజ్ బస్ ఆఫీసర్ కిన్నెర ఆనందరావు, శ్యాంసన్ తదితరులు పాల్గొన్నారు.

### మందకృష్ణ వ్యాఖ్యలు అర్థరహితం : రవికుమార్

ఖమ్మం, డిసెంబర్ 3: చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామిపై ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ చేసిన వ్యాఖ్యలు అర్థరహితమని బీఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, మాల మహానాడు గౌరవ సలహాదారుడు లింగాల రవికుమార్ ఖండించారు. మంగళవారం ఖమ్మంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాలలపై అసత్య ప్రచారం సరికాదని హెచ్చరించారు. నాగేశ్వరరావు, గంగాధర్, వినోద్, క్రాంతికుమార్, ఆనంద్‌కుమార్ పాల్గొన్నారు.

### ఖమ్మం డిపోలో వన భోజనాలు

ఖమ్మం, డిసెంబర్ 3: ఖమ్మం డిపో ఆవరణంలో మంగళవారం వన భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆర్టీసీ ఖమ్మం రీజినల్ మేనేజర్ సరిరాం మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికుల ఐక్యతను పెంచేందుకు కార్యక్రమాన్ని ఆర్టీసీ సంస్థ ఏర్పాటు చేసిందన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ ఆర్ఎం భవానీ ప్రసాద్, ఖమ్మం డిపో మేనేజర్ దినేష్‌కుమార్, అకౌంట్ ఆఫీసర్ బాలస్వామి, పర్సనల్ ఆఫీసర్ నారాయణ, అసిస్టెంట్ మేనేజర్ పాల్గొన్నారు.

### నిరుపేదకు ఆర్థికసాయం

ఖమ్మం, డిసుంబర్ 3 : ఖమ్మం నగరంలోని బొక్కలగడ్డలో ఉంటున్న షేక్ ఆబేదా కొడుకు సిద్ధిక్ అనారోగ్య సమస్యతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ ఖమ్మం యువజన విభాగ నాయకుడు మాటేటి కిరణ్‌కుమార్ మంగళవారం ఆసుపత్రికి వెళ్లి రూ.5 వేలు సాయం అందించారు. సిద్ధిక్‌ను పరామర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో అన్వర్, పాషా, కళ్యాణ్, ఉపేందర్, అఫ్రోజ్, రఫీ, నజీర్, మీరా పాల్గొన్నారు.

### పోలింగ్ స్టేషన్లను పరిశీలించిన ఎంపీడీవో

పెనుబల్లి, డిసెంబర్ 3: కల్లూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పోలింగ్‌స్టేషన్లను మంగళవారం ఎంపీడీవో చంద్రశేఖర్, ఎంపీవో సురేష్‌బాబు, ఈవో నందిశెట్టి నాగేశ్వరరావు పరిశీలించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

### సీసీఐలో పత్తి కొనుగోలు నిలిపివేత

కారేపల్లి, డిసెంబర్ 3: మండల కేంద్రంలోని సీసీఐ కేంద్రంలో పత్తి కొనుగోళ్లు తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ఇల్లెందు మార్కెట్ యార్డు చైర్మన్ బానోత్ రాంబాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సీసీఐలో అధిక పత్తి నిల్వ ఉన్నందున ఈ నెల 8వ తేదీ వరకు కొనుగోళ్లు జరపడం లేదని, రైతులు సహకరించాలని కోరారు.

### భూమిని ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలి

కారేపల్లి, డిసెంబర్ 3: తన వ్యవసాయ భూమితో పాటు ఇంటి స్థలాన్ని ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని గిరిజన బాధిత మహిళ మోకాళ్ల సమ్మక్క ఆవేదన వెలిబుచ్చింది. మండల పరిధిలోని పోలంపల్లి గ్రామంలో మంగళవారం విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. గ్రామంలో తన మామయ్య మోకాళ్ల నర్సయ్యకు చెందిన ఇంటి స్థలం, వ్యవసాయభూమిని పక్కనే ఉన్న సూరబాక మల్లీశ్వరీ ఆక్రమించుకున్నారని ఆరోపించింది. పోలీస్‌స్టేషన్, తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో సైతం ఫిర్యాదు చేశానని, అధికారులు న్యాయం చేయాలని వేడుకున్నది.

### రోడ్డు ప్రమాదంలో ఇరువురికి తీవ్ర గాయాలు

కొణిజర్ల, డిసెంబర్ 3: ద్విచక్ర వాహనాన్ని వెనుక నుంచి లారీ ఢీకొనడంతో ఇరువురు తీవ్ర గాయాలపాలైన ఘటన మండలంలోని పల్లిపాడు సమీపంలో మంగళవారం సాయంత్రం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కొణిజర్లకు చెందిన కే.రామలక్ష్మణుడు, అతని భార్య పద్మతో పాటు, ఎస్.గోవర్ధన్ ద్విచక్ర వాహనంపై వైరా నుంచి కొణిజర్ల వస్తున్నారు. ఈ క్రమంలో వెనుక నుంచి వస్తున్న లారీ వీరి వాహనాన్ని ఢీకొనడంతో రామలక్ష్మణుడు, గోవర్ధన్‌కు తీవ్రగాయాలు కాగా, పద్మకు స్వల్ప గాయాలయ్యాయి. స్థానికులు చికిత్స నిమిత్తం 108 వాహనం ద్వారా ఖమ్మం తరలించారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ప్రమాదంపై ఆరా తీశారు.

### మధిర కార్ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ యూనియన్ ఎన్నిక

మధిర, డిసెంబర్ 3: మధిర ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్ నందు మంగళవారం మధిర కార్ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ యూనియన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గొల్లమందల బాబురావు, ఉపాధ్యక్షుడిగా పదిమల గోపాలకృష్ణ, సభ్యులుగా ఎస్.కే.నాగుల్‌మీరా, ఎస్.కే.మునీర్, తోక సతీష్, ఎస్.కే.అఫ్జల్, కే.వెంకయ్య, ఎస్.కే.సైదులు, కే.వెంకటేశ్వర్లు, తొగర వెంకటేశ్వర్లు, వేల్పుల యోగి, గౌరవ సలహాదారులుగా ఎస్.కే.సలీం, కే.లవకుమార్, ఎం.డీ.గౌస్, వీ.సంగయ్య, కందుల రమేష్‌ను ఎన్నుకున్నారు.